GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
గురువారం 13-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తుది కౌన్సిలింగ్

8లో

- నేడు ఎన్ఆర్ఐ, పిజేటిఏయూ%-%డబ్ల్యుఎస్‌యూ డ్యూయల్ కోర్స్ లకి కౌన్సిలింగ్
- 14వ తేదీన వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యాసంస్థల సొసైటీ ప్రాయోజిత కోటా సీట్లకి కౌన్సిలింగ్
- 17వ తేదీ నుంచి కొత్త వ్యవసాయ కళాశాలల సీట్లు మరియు రెగ్యులర్/ ప్రత్యేక కోటా సీట్లకి కౌన్సిలింగ్
- 17వ తేదీన కొత్త కళాశాలల సీట్ల కౌన్సిలింగ్ కి హాజరుకానున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరాలు వెల్లడించిన ఉపకులపతి అల్దాస్ జానయ్య



# పడిపోతున్న ఉష్ణోగ్రతలు చలి పంజా

- తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత
- జయశంకర్ జిల్లాలో 9.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- రానున్న వారం రోజుల్లో మరింత తీవ్రతరం

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** తెలంగాణలో చలి పంజా విసురుతోంది. నవంబర్ రెండో వారంలోనే చలి తీవ్రత ఇలా ఉంటే ముందుముందు ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోజు రోజుకు చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. గత వారం రోజులుగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని చలి గాలుల ప్రభావం పెరిగింది. ముఖ్యంగా ఉత్తర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత అధికమైంది. వరుసగా నాలుగు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం సమయంలో పొగమంచు, చలిగాలులు వీస్తుండగా, రాత్రి సమయంలో చలి తీవ్రత క్రమక్రమంగా పెరుగుతోంది. చలి నుంచి రక్షణకు వెచ్చని దుస్తులు ధరించడం, వేడి ఆహారం తీసుకోవడం, చర్మ సంరక్షణ వంటి జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇక బుధవారం ఉదయం రాష్ట్రంలోనే ఈ ఏడాది అత్యంత చలి ప్రాంతంగా అసిఫాబాద్ నిలిచింది. అసిఫాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయయ్యాయి. ఉదయం 8.5 డిగ్రీల టెంపరేచర్‌తో రికార్డు నమోదైంది. ఆ తర్వాత ఆదిలాబాదాద్ 10.3 డిగ్రీలు, నిర్మల్ 10.7 డిగ్రీలు, కామారెడ్డి, 12, సంగారెడ్డి 11, మ్మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి జిల్లాల్లో 13 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# రిటైర్డ్ ఉద్యోగి డిజిటల్ అరెస్ట్

## నకిలీ కోర్టును సృష్టించి.. రూ. 56 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



2లో

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హ్యూమన్ ట్రాఫికింగ్ చేస్తున్నారని మీపై కేసు నమోదయ్యింది.. ఈ కేసు విషయం సుప్రీంకోర్టు జడ్జి ముందు హాజరుకావాల్సి ఉంటుంది.. తెల్ల బట్టలు ధరించి వీడియో కాల్‌లోకి మీరు హాజరుకావాలంటూ ఓ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ చేసిన సైబర్‌చీటర్స్ అతని బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 56 లక్షలు కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. తట్టిఅన్నారంలోని ఓ విల్లాలో నివాసముండే బాధితుడు రిటైర్డు ఉద్యోగి. ఆయనకు ట్రాయ్(టెలికాం డిపార్టుమెంట్) నుంచి మాట్లాడుతున్నామంటూ ఒక ఫోన్ కాల్ వచ్చింది. మీ మొబైల్ నంబర్ రెండు గంటల్లో డిస్‌కనెక్ట్ అవుతుందని, వివరాలు తెలుసుకోవడానికి 9 నొక్కండి అంటూ వాయిస్ మెసేజ్ వచ్చింది.

# రిటైర్డ్ ఉద్యోగి డిజిటల్ అరెస్ట్

బాధితుడు అందులో చెప్పినట్లు చేయడంతో తాము బెంగుళూర్ పోలీసులమని, మీ ఫోన్ నంబర్ చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో ఉపయోగించారని.. కేసు రిజిస్టర్ అయ్యిందంటూ చెప్పారు. మీ ఆధార్ కార్డును ఉపయోగించి నేరాలకు పాల్పడ్డారని, సదాకత్ ఖాన్ అనే వ్యక్తి కంబోడియా, మయన్మార్, ఫిలిప్పిన్స్‌కు సైబర్ నేరాలు చేసేందుకు హ్యూమన్ ట్రాఫిక్ చేస్తూ ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో పట్టుబడ్డాడని చెప్పారు. అందులో మీ ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ వివరాలు వచ్చాయని.. అందుకే మిమ్మల్ని కూడా ఈ కేసులో అనుమాని స్తున్నామని చెప్పారు.ఆ తరువాత తన పేరు కళ్యాణ్ చక్రవర్తి అని సీబీఐ ఆఫీసర్‌నంటూ, మరో వ్యక్తి సైతం మాట్లాడి ఈ విషయం ఎవరికి మీరు చెప్పకండి.. మీకు బెయిల్ మంజూరు చేస్తు న్నాం.. వాట్సాప్‌లో పేపర్స్ పంపిస్తున్నాం వివరాలు పంపించండి.. ఈ విషయం రహస్యంగా ఉంచాలంటూ సూచించారు. ఈ మేరకు బెయిల్ పేపరంటూ కొన్ని పేపర్లు పంపించి వివరాలు తీసుకున్నారు. మీరు సీనియర్ సిటిజన్ కావడంతో నేరుగా సుప్రీంకోర్టు జడ్జి ముందు హాజరు పరుస్తామని, ఈ కేసు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో నడుస్తోందని, జడ్జి ముందు హాజరుకావడానికి మీరు తప్పని సరిగా తెల్ల బట్టలు వేసుకొని ఉండాలని, జడ్జి సీట్‌లోకి వచ్చినప్పుడు లేచి నిల్చొని ఆయన కూర్చున్న తరువాతే మీరు కూర్చోవాలంటూ సూచించారు. మీకు ఈ కేసుతో ఎలాంటి సంబంధం లేదని తేల్చాలంటే మీ బ్యాంకు ఖాతాలు తనిఖీ చేయాల్సి ఉంటుందని, అందులో ఉన్న నగదు మేం సూచించిన ఖాతాలోకి బదిలీ చేసి, మీకు ఏమి సంబంధం లేదని తేలితే ఆ డబ్బంతా తిరిగి మీకు పంపించేస్తామంటూ చెప్పారు. లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తోందంటూ భయపెట్టించి, అతని ఖాతాలలో ఉన్న రూ. 56 లక్షలు కాజేశారు. ఈ విషయం తనకు తెలిసిన వారితో బాధితుడు చర్చించగా ఇదంతా మోసమని చెప్పగా.. అతను రాచకొండ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

**సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి.. డబ్బులు పోగొట్టుకుని..**

పోచారం, నవంబర్ 12: సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మిన ఇద్దరు వ్యక్తులు డబ్బులు పోగొట్టుకున్నారు. ఈ ఘటనలు పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకున్నాయి. ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ వివరాల ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లోని నవదుర్గ కాలనీలో నివాసం ఉండే మాలోత్ రవి(28)కి గుర్తు తెలియని వ్యక్తి (సైబర్‌నేరగాడు) ఫోన్ చేయగా మాట్లాడాడు. పెద్ద పెద్ద హోటళ్లకు రేటింగ్ ఇవ్వాలని, ఇందులో మీకు 10 శాతం కమీషన్ ఇస్తామని నమ్మించారు. అతని నుంచి ఓటీపీ తెలుసుకుని రూ.1లక్షా 9వేల రూపాయలను కాజేశారు. అలాగే.. మరో ఘటనలో పోచారంలోని సాయి ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉండే సత్యానంద్‌కు సైబర్ నేరగాడు ఫోన్ చేసి యాక్సిస్ బ్యాంక్ నుంచి బీమా యాక్టివేట్ చేయాలంటూ నమ్మించి.. అతని ఖాతా నుంచి రూ.1,34,389 రూపాయలను కాజేశాడు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన 43 మంది – "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" ప్రోత్సాహకం



**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రాంతం నుంచి ఎక్కువ మంది సివిల్స్ పరీక్షలలో పాసై రాష్ట్రానికి పేరు తేవాలని, తద్వారా తర్వాతి కాలంలో రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలవాలని భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం రెండో ఏడాది మంచి ఫలితాలను సాధించింది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రోత్సాహకాన్ని అందుకున్న మొత్తం 202 మందిలో, 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. ఈ పథకంలో భాగంగా ప్రిలిమ్స్ లో పాసైన 202 మంది సివిల్స్ అభ్యర్థులకు మెయిన్స్ లో పాల్గొనడానికి ప్రోత్సాహకంగా సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ నిధుల నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఈ ప్రోత్సాహకంతో సివిల్ అభ్యర్థులు ఆర్థికపరమైన అంశాల గురించి ఆలోచించకుండా మెయిన్స్ పరీక్ష పైనే ధ్యాస ఉంచి, దానిని రాసినందువల్ల 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. దీనిపై సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఒక ప్రకటన చేస్తూ తెలంగాణ ప్రాంతం నుండి ఎక్కువ మంది అభ్యర్థులు సివిల్స్ లో విజేతలుగా నిలవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహకారం అందించిందని, ఒకేసారిగా 43 మంది ఫైనల్ ఇంటర్వ్యూకి ఎంపిక కావడం ఎంతో సంతోషకరంగా ఉందని, దీనిలో కూడా వారంతా విజయం సాధించి, అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు సంవత్సరం తాము 140 మంది ప్రిలిమ్స్ పాస్ అయిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ప్రోత్సాహకాన్ని అందించామని అయితే వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, వారికి మరో లక్ష చొప్పున ప్రోత్సహకం అందజేయగా వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారని తెలియజేశారు. ఈసారి ఎంపికైన 43 మందిలో రంగారెడ్డి జిల్లా నుంచి 12 మంది, వరంగల్ 4, మేడ్చల్ మల్కాజిగిరి 4, హైదరాబాద్ 3, నల్గొండ 3, మెదక్ 2, జగిత్యాల 2, అదిలాబాద్ 2 ఇతర జిల్లాల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు.

తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో సివిల్స్ కు ఎంపిక అవ్వాలన్న ఉద్దేశంతో తాము చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం విజయవంతమైందని భావిస్తున్నామని, పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన 43 మంది విద్యార్థుల కు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించిందని. దీని వల్ల వారంతా కేవలం చదువుపైనే ధ్యాస ఉంచి మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఫైనల్స్ లో కూడా విజేతలై రాష్ట్రానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ సందేశాలలో పేర్కొన్నారు. త్వరలో ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మరో లక్ష ప్రోత్సహకం అందిస్తామన్నారు.



# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించండి**

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను బుధవారం ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి అబ్దుల్ రహమాన్ జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మీ, ఎస్సై రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ లో అద్భుత ప్రదర్శన -రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థులు

: ఉమ్మడి ఖమ్మం ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎస్.ఆర్ బి.జి.ఎన్.ఆర్ కాలేజ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో దమ్మపేట గిరిజన గురుకుల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలలో బి. మహేష్ 1500 మీటర్ల, 3000 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, కె. శ్రీశాంత్ ట్రిపుల్ జంప్‌లో రెండవ స్థానం, లాంగ్ జంప్‌లో మూడవ స్థానం, అలాగే టి. అజయ్ జావెలిన్ త్రో విభాగంలో రెండవ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.వీరు రాష్ట్ర స్థాయికి ఎంపికై ఈ నెల 14 నుండి 16 వరకు సికింద్రాబాద్ జిమా?నా గ్రౌండ్స్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ పూనెం వీరాస్వామి , వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి విల్లా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను కృషితో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ పద్దం ప్రసాద్, శ్రీ బుచ్చయ్యలను కూడా వారు ప్రశంసించారు. అలాగే పాఠశాల టీచింగ్ ,నాన్-టీచింగ్ సిబ్బంది సభ్యులు రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయ పతాక ఎగరేయాలని ఆకాంక్షించారు.

# నవంబర్ 16న కమ్మ మహాజన సంఘం వనసమారాధన



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) నవంబర్ 12:** కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 16న జరగబోయే కార్తీక మాస వనసమారాధన ఈసారి మరింత ఘనంగా, వైభవంగా జరగనుంది. కార్యక్రమం ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. చేరుకూరి వారి మామిడి తోటలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము ఈ వివరాలు వెల్లడించారు. వనసమారాధన ప్రధాన లక్ష్యం సమాజంలో బంధుత్వం, ఏకతా భావం, పరస్పర అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం మన సమాజ ఐక్యతకు ప్రతీక. కుటుంబాలు, పిల్లలు, మహిళలు, యువత అంతా కలిసి ఆనందం పంచుకునే వేదికగా వనసమారాధన నిలుస్తోంది, అన్నారు. ఈ ఏడాది వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల కోసం ప్రత్యేక పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నారు.అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో పాటు పలు క్రీడా పోటీలు కూడా ప్రధాన ఆకర్షణలుగా ఉండనున్నాయి. తెలంగాణ సంస్కృతి, మట్టి వాసన ప్రతిబింబించేలా వేదిక అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించామని వారు తెలిపారు. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, శ్రేయోభిలాషులు, మహిళలు, యువత ఈ వనసమారాధనలో పాల్గొనబోతున్నారని వివరించారు. ఈ మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకుల్ల నీరజ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వంటి పలువురు ప్రజా ప్రతినిధులు, సంఘ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.కమ్మ మహాజన సంఘం కేవలం సామాజిక వేదిక మాత్రమే కాదు, సేవా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను ముందుకు తీసుకెళ్తున్న కుటుంబం. వనసమారాధన మన సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. పిల్లలకు వినోదం, పెద్దలకు ఆధ్యాత్మిక స్ఫూర్తి, మహిళలకు గుర్తింపు కలిగించేలా కార్యక్రమాలు ఉంటాయి," అని కొల్లు రఘు సత్యనారాయణ, చావా రాములు తెలిపారు. మీడియా సహకారం వల్ల సంఘ కార్యకలాపాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయని, ఈ సత్సమాజ కార్యక్రమాన్ని అందరికీ చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో విలువైనదని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సంఘ ప్రతినిధులు తెలిపారు. లినవంబర్ 16న జరగబోయే ఈ వనసమారాధనలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక బంధం ఉట్టిపడేలా కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘ నాయకులు నున్నా మాధవరావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, మందడపు రామకృష్ణ, కొత్తపల్లి నీరజ, వై వి, బత్తిని నాగప్రసాద్, కేతినేని హరీష్, కొల్లి వెంకటేశ్వరరావు, గరికపాటి వెంకట్రావు, రావూరి సైదుబాబు, దిరిశాల వెంకటేశ్వరరావు, నున్నా నవీన్, పోటు శరత్, కమ్మ మహాజన సంఘం సంఘం వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలాకుమారి, కార్యవ%స్రఎ ఎ ఎ% ర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నంబూరి సత్యనారాయణప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్ రావు, నల్లమల ఆనంద్, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలతో పాటు బాలామృతం అందించాలి

**అంగన్వాడీ టీచర్ అలివేల**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఆరు నెలలు దాటిన పిల్లలందరికీ తల్లి పాలతో పాటు అదనంగా బాలామృతం అందించాలని అంగన్వాడీ టీచర్ అలివేల తెలిపారు. సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు బాలామృతం అందించడంతో బిడ్డ ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని చెప్పారు బిడ్డ మానసిక శారీరక ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాల్లో లభిస్తున్న పౌష్టికాహారం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షామా, సంధ్య, జాకీర బేగం, జైనబ్, రేష్మ, సమీనా, ఉమేరా, సాబేర, ఆసియా తదితరులు ఉన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మండలములోని కొరటికల్ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్ ,పంతంజలి ప్లాంటేషన్ ఆఫీసర్ బానుచందర్ రైతులకు అవగాహన కల్పించారు..డ్రిప్ పరికరాలు ఎస్సీ ఎస్టీ లకు 100 శాతం బీసీలకు 90 లక్షల ఓసీలకు 80 శాతం రాయితీ వస్తుంది అన్నారు..ఆసక్తి వున్న రైతులు ఆయిల్ ఫామ్ పంటను వేయాలని సూచించారు..డైరెక్టర్ కుతాటి లక్ష్మయ్య,మానిటరింగ్ అధికారి టి రేణుక, సిఈఓ పాలకూరి సుఖేందర్ ,స్వామి రైతులు పాల్గొన్నారు.




# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం



**చౌటుప్పల్. నవంబర్ 12. క్రైమ్ మిర్రర్:** కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు అండగా ఉంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలిపారు. బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మార్వో వీరబాయి, చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లు పాల్గొని మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను నలుగురు లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి పథకం ద్వార మంజూరైన డబ్బులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ



**చౌటుప్పల్. నవంబర్12. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులకు మూడో రోజు నిర్వహించారు. శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప స్వామి మలాదారులకు ఊడుగు లక్ష్మీ - సతీష్ గౌడ్ దంపతులు, వారి కుమారులు శ్రీకాంత్ గౌడ్, తరుణ్ గౌడ్ లు పాల్గొని నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిత్య అన్న ప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ...అయ్యప్ప మాలదారులకు ప్రసాద వితరణ నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతమని, తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎళ్ల వేళల ఉండాలని, ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని కోరారు. అయ్యప్ప స్వామి మాలదారులు, శివదీక్ష మాలదారులు అన్నదాతలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ నిర్వాహకులు తొర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందోజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, బందారపు శివగౌడ్, చెరుకు చైతన్య, తొర్పునూరి సాయి, తొర్పునూరి సాయిలుగౌడ్, తొర్పునూరు శివ, చెరుకు చందు, ఆలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు జేఎన్టీయూలో ర్యాగ్గింగ్ పై విచారణ జరిపించాలి

- బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి
- యాంటీ ర్యాగ్గింగ్ కమిటి ని పటిష్టపరచాలి
- సెక్యూరిటీ చీఫ్ ను ఉద్యోగం నుంచి తొలగించాలి
- అడ్మినిస్ట్రేషన్ విఫలం వల్లే ఇలాంటి సంఘటనలు
- సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్.



**జగిత్యాల, నవంబర్ 12(క్రైమ్ మిర్రర్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం నాచుపల్లి శివారులోని కొండగట్టు జేఎన్టీయూ క్యాంపస్ లో సీనియర్ విద్యార్థులు, బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులను ర్యాగింగ్ చేసిన ఘటనపై యూనివ ర్సిటీ, పోలీస్ అధికారులతో విచారణ జరిపించా లని ప్రముఖ సంఘ సేవకులు గాలిపెల్లి కుమార్ డిమాండ్ చేశారు. ఇద్దరు జూనియర్ వి ద్యార్థుల చేత పెళ్లి చేస్తున్నట్లు తంతు జరిపించి, చున్నీలు వేసుకుని డ్యాన్స్ చేసి, ఈ తంగాన్ని వీడియో చిత్రీకరించి, సీనియర్ విద్యార్థులు పోస్ట్ చేసి వైరల్ చేశారన్నారు. ఈ వికృత సంఘటన వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటన జరిగి నాలుగు రోజులు గడిచి, ఆ వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నప్పటికీ అధికారుల చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. క్యాంపస్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇటీవల కాలంలో విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించాడని విద్యార్థుల ఆందోళన కూడా చేశారన్నారు. క్యాంపస్ అడ్మినిస్ట్రే షన్ విఫలం కావడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. వెంటనే యాంటీ ర్యాగిం గ్ కమిటి ని ఏర్పాటుచేసి, ర్యాగింగ్ ని పూర్తిగా నిరోధించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వ హిస్తామన్నారు.

# గొర్ల మేకలకు నట్టల మందులు పంపిణీ చేయాలి

- జి ఎం పి ఎస్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో గొర్రెల మేకల సమస్యలపై స్థానిక ప్రాథమిక పశువైద్యశాల అధికారి వై రేఖ కు జి ఎం పి ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం,జిల్లా ఉపాధ్యక్షులు నారి వెంకటేష్ లు మాట్లాడుతూ గ్రామంలో గొర్రె,మేకలకు నట్టల మందులు ప్రభుత్వము ఇవ్వక మూడు సంవత్సరాలు గడుస్తుందని గొర్రెలకు మేకలకు మందులు అందక కాపరులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గొర్రెల మేకలకు మూతి వాపు టీకాలు గొర్రెల మందల వద్దకు వెళ్లి టీకాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరులకు 5,000 పింఛన్లు ఇవ్వాలని గ్రామ సొసైటీకి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ గ్రామ కమిటీ సభ్యులు కుందారపు రమేష్ నారి రామనరసయ్య, కవిడే మల్లయ్య, కుందారపు నరసింహ, కొమ్ము యాదయ్య, నారి జంగయ్య, ఐలయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

- విద్యతోపాటు సమాజ సేవ అభినవ్ హై స్కూల్ ప్రత్యేకత...
- అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు...
- అలరించిన కూతురు.కృష్ణమూర్తి మిమిక్రీ ఆర్టిస్ట్....




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని పంపింగ్ వెల్ రోడ్ లోని అభినవ్ హై స్కూల్ స్కూల్లో జరిగిన ఆహార ధాన్యాలు వితరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన విద్యార్థులో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అభినవ్ స్కూల్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, విద్యతోపాటు సమాజ సేవ పట్ల విద్యార్థులను చైతన్యం చేసే విధంగా వీరి బోధన సాగుతుందన్నారు. గతంలో ఈ స్కూల్ విద్యార్థులు పలుమార్లు అన్నం ఫౌండేషన్ కు విరాళాలు అందించడం ఎప్పటికీ మరువలేనన్నారు. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాల పట్ల వారి దృష్టి మళ్లించడంలో, ఆ దిశగా విద్యార్థులను చైతన్యం చేయడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఇదే సేవా దృక్పథాన్ని విద్యార్థులు భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని, ఆ విధంగా విద్యార్థులను, మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో ఈ పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం అన్నారు. అభినవ్ స్కూల్ యాజమాన్యం పారుపల్లి రమణ, కరస్పాండెంట్ అరుణ కుమారి మాట్లాడుతూ తమ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు, విపత్తుల సమయంలో నిరాశ్రయులకు అండగా నిలిచేందుకు విరాళాల సేకరణ, అభాగ్యులను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు ఇలా ప్రతి కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులను కొనసాగిస్తామని తెలిపారు. ఒకవైపు చదువులో ఉత్తమ ఫలితాలు సాధించడంలోనూ తమ విద్యార్థులు అగ్ర స్థానంలో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ కూతురు.కృష్ణమూర్తి విద్యార్థుల ముందు తన మిమిక్రీతో అలరించారు. విరివిగా పెద్ద సంఖ్యలో ఆహార ధాన్యాలు, సరుకులు సహకారం ఇచ్చన స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ రుణాలతో మహిళల అభివృద్ధి



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** సెర్ప్ ద్వారా రుణాలను పొంది మహిళలు అభివృద్ధిలోకి రావాలని డిఆర్డిఓ అప్పారావు కోరారు .బుధవారం సెర్ప్ ద్వారా లబ్ధి పొందిన నాన్ పామ్ యూనిట్లు జాన్సన్ ఎంటర్ ప్రైసెస్ కు సంబంధించిన మిల్క్ ప్రొడక్ట్స్, టీ పొడి, కిరాణా షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల స్వయం సమృద్ధికోసం ప్రభుత్వం రుణాలు అందిస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ సురేష్,డిపిఎం లక్ష్మీ నారాయణ, అరుణ్ కుమార్ ఏపిఎం కె.వెంకట్ రెడ్డి, యన్.నగేష్ ,సీసీ సునీత ,విఓఏ లు భాగ్యలక్ష్మి, లింగాల సత్తయ్య, అనిల్,పరుశురాం,మండల సమాఖ్య సిబ్బంది గీత ,ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

# పిట్లంలో రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత,కేసు నమోదు

- పిట్లం ఎస్సై వెంకట్రావు




తేదీ 11.11.2025 మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో బిచ్కుంద మండలం పుల్కల్ గ్రామం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పిట్లం మండల కేంద్రంలోని శివాజీ స్టాచ్ వద్ద పట్టుకొని,వారిపై కేసు నమోదు చేసి,ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని పిట్లం ఎస్సై వెంకట్రావు తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన జుక్కల్ ఎమ్మెల్యే

**జుక్కల్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం మైభాపుర్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు మరియు జుక్కల్ మండలం బిజ్జల్వాడి గ్రామంలో రూ. 29 లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి బుధవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ....జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రోడ్లు,డ్రైనేజి వ్యవస్థ,త్రాగునీరు వంటి మొదలగు మౌలిక సదుపాయాలను కల్పించడమే గాక విద్యా వైద్య వ్యవస్థలను మెరుగుపరుస్తామని,గత పదిహేనేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన హన్మంత్ షిండే నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ మండలానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామానికి చెందిన లింగరాజు లక్ష్మీ దంపతులు నివాసం ఉండే పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది..విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.గ్రామస్థులు ,కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్థులు పాల్గొన్నారు..

# పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల అలుగునూర్ లో దాత పట్టేటి వెంకటయ్య కుమారుడు రవి కిరణ్ (సబ్ ఇన్స్పెక్టర్) సహకారంతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పెదనెమిల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య పాల్గొని మాట్లాడుతూ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ సమకూర్చి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దాతకు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో దాత పట్టేటి వెంకటయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య, పంచాయతీ సెక్రటరీ రమేష్ పాఠశాల సిబ్బంది నాగేశ్వరరావు ,శ్రీనివాస్, రేణుక,ముత్తయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం



**కోదాడ నవంబర్ 12 క్రైమ్ మిర్రర్:** కోదాడ పట్టణ పరిధిలో గల సెనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో భట్టు ప్రియాంక జన్మదినం సందర్భముగా ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు అనాథ పిల్లలకు ఈ రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాల్లో బట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ సమాజ సేవా కార్యక్రమంలో ముందుంటుందని అన్నారు అనాథ పిల్లలకు బీదవారికి చేయూతనిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ ,వారి సతీమణి భట్టు లీలాబాయి, కుమారులు భట్టు కేవల్ పంత్, భద్రీ పంత్ , కోడలు సిరి పద్మ, డుంగ్రోత్ లాలు ,భట్టు వెంకటేశ్వర్లు ,భట్టు శివాజీ , రత్నావత్ తిరుమల్ లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రైతు సంఘం నాయకులు

- ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరిగే అక్రమాలను అరికట్టాలి
- ఆర్డీవోకు వినతిపత్రం అందజేత
- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,చీరిక అలివేలు

**చౌటుప్పల్.నవంబర్ 12. క్రైమ్ మిర్రర్:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో జరిగే అక్రమాలను అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్డిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మకానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రాగ మిల్లర్లు,అధికారులు కుమ్మక్కై ఏ గ్రేడ్ గా ఉన్న ధాన్యాన్ని బి గ్రేడ్ గా రాయడం దారుణమని అన్నారు. బి గ్రేడ్ గా రాయడం వలన రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. రైతాంగం వరి కోతలు మొదలుపెట్టాక మండల వ్యాప్తంగా ఉన్న 16 సెంటర్లలలో ఏకరాకు 20 నుండి 30 బస్తాలు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోయాయని తెలిపారు.వెంటనే ప్రభుత్వ అధికారులు, ఆర్డిఓ కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యాన్ని పరిశీలించి ఏ గ్రేడ్ గా వచ్చిన ధాన్యాన్ని అదే విధంగా రాసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి ఎండి పాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు చీరిక సంజీవరెడ్డి, రైతు సంఘం మున్సిపల్ కార్యదర్శి ఆకుల ధర్మయ్య, అధ్యక్షులు బొడ్డు అంజిరెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా





అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, నాయకులు పొట్టు శ్రీను, యాట ముత్యాలు, సత్తిరెడ్డి, కొంతం యాదిరెడ్డి, చెన్నగోని మల్లేశం, పడమటి యాదిరెడ్డి, జున్నికంటి దేవయ్య, కొత్త నరసింహ, అరిగే వీరస్వామి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం

**వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఫెడరేషన్.**

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, యం. సైదులు.**

**శంకర్ పల్లి నవంబర్ 12:** జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని శంకర్పల్లి మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలో తీసుకున్న తీర్మానాలను జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ప్రధాన ఎజెండా అంశాలుగా చేర్చుకొని సుదీర్ఘంగా వాటిపై చర్చించారు. మహాసభ తీర్మానాలపై జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్టు గా పని చేస్తున్న వారికి దక్కాల్సిన అక్రిడేషన్ కార్డులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆపద ఉన్న సరైన సమయంలో స్పందించి యూనియన్ అండగా



నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అందించేందుకు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించే దిశగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 43 మందితో జిల్లా పూర్తి స్థాయి కమిటీని జిల్లా కార్యదర్శి మైల సైదులు ప్రకటించారు.

# ప్రజల ఆలోచనలను వినడం ప్రభుత్వం నేర్చుకోవాలి : కప్పాటి పాండురంగారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా అని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి ప్రశ్నించారు. బుధవారం విలేఖరులకు అందజేచేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నల్గొండలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హోర్డింగులు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రే తొలగించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం పోస్టర్ల తొలగింపు మాత్రమే కాదు, ప్రజా అభిప్రాయాన్ని అణచివేయాలనే రాజకీయ దుర్మార్గమని పాండురంగారెడ్డి



మండిపడ్డారు. జాగృతి జనంబాట కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రయత్నం జరుగుతుండగా, ఆ హోర్డింగులు ఏర్పాటు చేయడంలో తప్పేముందని, ఈ దుశ్చర్య వెనుక మంత్రి కోమటిరెడ్డి హస్తం ఉందని ఆరోపిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది న్యాయసూత్రాలను తుంగలో తొక్కిన చర్య అని, ఒకవైపు ప్రభుత్వ నిధులతో అధికార పార్టీ నేతల పోస్టర్లు ఎక్కడపడితే అక్కడ పెట్టడం, మరోవైపు ప్రజా కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలు కూడా భరించలేకపోవడం ఇదేనా ప్రజాస్వామ్య స్వేచ్ఛ అని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష స్వరాన్ని అణగదొక్కడం అధికార దుర్వినియోగం కాదా ప్రజల ఆలోచనలను వినడం నేర్చుకోవాలి అదే నిజమైన ప్రజాస్వామ్యమని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయుల పిఆర్సీఅమలుపరచాలి



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఉద్యోగ ఉపాధ్యాయుల పీఆర్సీ రిపోర్టును ప్రభుత్వం తెప్పించుకొని వెంటనే అమలుపరచాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రామనరసయ్య డిమాండ్ చేశారు.బుధవారం టీపిటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని తాళ్ల సింగారం ,హేమ్లాతండా ,సోమ్లాతండా ,జాల్తండా,కొత్తగూడెం ,ఎడవెల్లి చిల్పకుంట్ల ,వెంకేపల్లి పాఠశాలలో ఉపాధ్యాయులకు సభ్యత్వం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ –ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే ప్రకటించాలని,పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.రిటైర్ అయిన ఉద్యోగుల అన్ని రకాల బెనిఫిట్స్ ని వెంటనే చెల్లించాలి.తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ కి ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పుప్పాల వీరన్న, ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాస్, పోతురాజు నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి దీకొండ మహేష్,మద్దిరాల మండల ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్,రావుల హన్మంతు, అజీజ్, అశోక్,సంద శ్రీనివాస్,జలగం ఏకస్వామి,రాంబాబు, మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్,సౌనయ్య,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమం

- **మీ డబ్బు మీ హక్కుపై ఈనెల 14న రంగారెడ్డి జిల్లాలో ఉమ్మడి శిబిరం**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4న గుజరాత్లోని గాంధీనగర్లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది 2025 అక్టోబర్ 01 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని రంగారెడ్డి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థిక పరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా ఉంది. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్బీఐ, సెబీ, ఐఆర్డీఏఐ, పిఎఫ్ఆర్డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారు. 2025 నవంబర్ 14న రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఉమ్మడి శిబిరం జరుగుతుంది. క్లెయిమ్ చేసుకొని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందవచ్చు అన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం

- **షీ టీమ్ ఎస్ఐ మల్లేష్**
- **షీ టీం టోల్ ఫ్రీ నెంబర్: 1930**
- **షీ టీం వాట్సాప్ నెంబర్లి8712686056**




**కోదాడ నవంబర్ 12 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ నరసింహా, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, షీ టీమ్ ఎస్ఐ మల్లేష్ బాలికా చైతన్యంలో భాగంగా %వా=వీ% సంకల్ప పాఠశాల నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో షి టీమ్ ఎస్ఐ మల్లేశ్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్లి87126860561 కు లిసమాచారం ఇవ్వాలని తెలిపినారు."టీ సేఫ్" యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు. తమ ఫోటోలు గాని కుటుంబ సభ్యుల సమాచారం గాని సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని అన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ఞూ% లుగా పెట్టుకోవద్దని చెప్పారు. తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. సైబర్ నేరాల భారిన పడితే అధైర్య పడకుండా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమం నందు పాఠశాల ప్రిన్సిపాల్ అభినందన్ గారు, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి, నాగేంద్ర బాబు ల, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

- **అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, నవంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** అయ్యప్ప స్వామి చల్లని చూపులు శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలపై ఉండాలని పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ లో కూకట్ పల్లి జోన్ ఆంధ్రప్రభ దినపత్రిక ఇంచార్జ్ రాహుల్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్, అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వి వి నగర్ (హైదర్ నగర్) సబ్ సెంటర్ ఆశలు నెల మొత్తం పని చేసిన పారితోషకం ఇవ్వని పై అధికారులు

- **తీవ్రంగా కండించిన సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**బాలానగర్, నవంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పి హెచ్ సి పరిధిలోని వివి నగర్ (హైదర్ నగర్) సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఆశలకు ఏడు మందికి కావాలనే పారితోషాకాలు వెయ్యకుండా జీరో బిల్లు వేసి ఏడు మంది ఆశాల కడుపు కొట్టిన అధికారులపై సిఐటియు బాలానగర్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. పనికి తగ్గ పారితోషకం మంటూనే ఆశలకు పని తగ్గ వేతనం వెయ్యకుండా చేసిన పని ని కూడా చేర్చకుండా కక్ష కట్టి ఆశలకు పారితోషకం ఇవ్వకుండా చేశారు. ఇమ్యూనిటీ, ఆశ డేలకు హాజరు అయినా సర్వే లు చేసిన ఎన్సిసి లు ఒక్కటి, రొండు, మూడు చేసిన జీతం వెయ్యం అని ఆశలను వేదిస్తున్న అధికారులు దీని పై ఉన్నత అధికారులు స్పందించి పారితోషకాలు వేయకుండా అడ్డుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని ఆశాల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది. ఆశాలకు ఒకపక్క అధికారుల వేధింపులు, మరోపక్క ఈ నెల జీతం రాలేదని కుటుంబం నుంచి గొడవలు తీవ్ర మనవేదనలో ఆశాలు ఆశాలకు జాబ్ సీట్లో లేని పనులు మేము చేయమని మాట్లాడడంతో ఇలా పారితోషకాలు వేయకుండా ఆశాలను వేధిస్తున్నారని ఇలాంటి పునరావతమైతే బాలానగర్ పిహెచ్సి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు.



# ఢిల్లీ పేలుళ్లతో హై అలర్ట్... అప్రమత్తమైన సైబరాబాద్ సిపి

- సున్నిత ప్రాంతాలపై నిఘా ఉంచాలని అవినాష్ మొహంతి ఆదేశాలు
- బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ముందస్తు విస్తృత తనిఖీలు



**బాలానగర్, నవంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** రాజధాని ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట (రెడ్ ఫోర్ట్) సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన కారుబాంబు పేలుడు ఘటన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది. పలు రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా పలు నగరాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. అప్రమత్తమైన సైబరాబాద్ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు సీపీ అవినాష్ మొహంతి ఐపీఎస్, ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ల పరిధిలో ముందస్తు తనిఖీలు ముమ్మరం చేశారు. సిపి సూచనల మేరకు రద్దీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం, నాకా బందీ చేపట్టడంతోపాటు, సున్నిత ప్రాంతాలపై నిఘా ఉంచాలని అవినాష్ మొహంతి ఆదేశించారు. ఈ భద్రతా చర్యల్లో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో బుధవారం ప్రత్యేక సోదలు నిర్వహించారు. బొంబ్ డిటెక్షన్ స్కడ్ (బాంబు డిటెక్షన్ స్క్వాడ్) ఇంటెలిజెన్స్ విభాగం అధికారుల సహాయంతో జరిపిన ఈ తనిఖీల్లో జనసంచారం అధికంగా ఉండే ప్రధాన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాలానగర్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యంగా జనసంచారం ఎక్కువ ఉండే ప్రాంతాలలో గంటల తరబడి తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఐడిపిఎల్ డిమార్ట్, విమల థియేటర్, రాజు కాలనీలోని దుర్గమాత దేవాలయం, సాయి నగర్‌లోని సాయి నాగేంద్రాలయం, శివాలయం, నర్సాపూర్ చౌరస్తా బస్టాప్ ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, వాహనాలను బాంబ్ డిటెక్షన్ స్కడ్ నిపుణులు జాగ్రత్తగా పరిశీలించారు. రాబోయే రోజుల్లో కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిఘా కొనసాగుతుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే తక్షణమే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్యవివాహాలను నివారించాలి





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య మేడం ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల యందు ఆక్స్ఫర్డ్ స్కూలు కృష్ణవేణి సెంటిమేరి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం బాల్య వివాహాలు నల్గొండ జిల్లాలో బాల్య వివాహాలు ఆగడం లేదని బాల్య వివాహాల పైన ఫోక్సో చట్టాలు బాల్య కార్మిక వ్యవస్థ మత్తు పదార్థాలు తదితర అంశాల పైన విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో బాల్యవివాహాలు ఎక్కువ జరగడం దురదృష్టకరమని వాటిని నివారించే అవసరం ఉందని అలాగే చిట్యాల మండలంలో మహిళల నిష్పత్తి శాతం పురుషుల కంటే తక్కువగా ఉందన్నారు బాల్యవివాహాల కారణంగా అమ్మాయిల జీవితం శారీరకంగా మానసికంగా అర్థాంతంగా నిలిచిపోతుందన్నారు అమ్మాయిలకు పరిసరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సమాజంలో జరుగుతున్న మంచి చెడులను గమనిస్తూ ఉండాలని సూచించారు విద్యార్థి దశలో విద్యార్థులకు విద్యాభ్యాస మే వ్యాపకంగా ఉండాలని ఇతర వ్యాఖ్యలపై మోజు పెంచుకోకూడదని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు శిశు విక్రయాలు బాల్యవివాహాలు ఎక్కడ జరిగినా పోలీసులకు అంగన్వాడీ కేంద్రాలకు సమాచారం అందించాలని అన్నారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 1098 హెల్ప్ లైన్ నెంబర్లు పట్ల అవగాహన పెంచుకోవాలని ఎలాంటి సంఘటన వ్యతిరేక సంఘటనలు జరిగిన ఈ నెంబర్లను ఆశ్రయించాలని ఫోక్సొచ్చటం లైంగిక వేధింపుల కు గురి అయిన వారి పైన కఠినంగా 20 సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని వీటి పైన అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏసీ డిపో వెంకటమ్మ గారు ఆక్స్ఫర్డ్ స్కూల్ హెచ్ఎం పెద్ది నరేందర్ సెంట్ మేరీ స్కూల్ హెచ్ఎం అలెగ్జాండర్ కృష్ణవేణి స్కూల్ హెచ్ఎం వెంకట్ రెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ హెచ్ఎం సుశీల అంగన్వాడి టీచర్లు దాడి అరుణ అపర్ణ బుజ్జమ్మ కృష్ణవేణి తదితరులు విద్యార్థులు టీచర్స్ పాల్గొన్నారు

# ఆరాంఘర్ వద్ద రోడ్డు పనుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపు

రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ సి.హెచ్.రాజు

**గండిపేట(క్రైం మిర్రర్):** రోడ్డు పనుల కారణంగా ఆరాంఘర్ ప్రాంతంలో ట్రాఫిక్ మళ్లింపు చేపడుతున్నట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ సి.హెచ్.రాజు తెలిపారు. ఇండియానా బేకరీ, ఆరాంఘర్ వద్ద జరుగుతున్న రోడ్డు పనుల దృష్ట్యా వాహణాల రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని ఆర్టీసీ బస్సులతో సహా అత్తాపూర్ వైపు నుంచి వచ్చే ట్రాఫిక్ ఆరాంఘర్ అండర్‌పాస్ గుండా చంద్రయాణగుట్ట/ ఎల్‌బీనగర్ వైపు వెళ్లాలన్నారు. బహదూర్‌పురా నుంచి వచ్చే ట్రాఫిక్ ఆరాంఘర్ వద్ద నేరుగా ఓల్డ్ కర్నూల్ రోడ్డు వైపు కొనసాగుతుందన్నారు. తరువాత దుర్గానగర్ వైపు ఎడమవైపు మలుపు తీసుకోని చంద్రాయణగుట్ట వైపు వెళ్లాలన్నారు. శంషాబాద్ నుంచి వచ్చే ట్రాఫిక్ ఆరాంఘర్ వద్ద ఓల్డ్ కర్నూల్ రోడ్డు వైపు యూ టర్న్ తీసుకోని ఆపై దుర్గానగర్ వైపు ఎడమవైపు మలుపు తీసుకోని చంద్రాయణగుట్ట వైపు వెళ్లాలన్నారు. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని తదనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.








## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, నవంబర్ 12 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మబండ రైతు బజార్ ఎదురుగా ఉన్నా డంపింగ్ యార్డ్ వద్ద డామేజ్ అయిన రోడ్డు మరమ్మత్తు పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ డంపింగ్ యార్డ్ చిన్న వర్షానికి కూడా రోడ్డు మీద వర్షపు నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించే విధంగా రోడ్డును మరమ్మత్తులు చేసి వర్షపు నీరు నిలవకుండా సాఫీగా వెళ్లేలా పనులు చేపడుతున్నామని తెలియచేసారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి, సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సూరారం ప్రభుత్వ పాఠశాలలో..స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

- నాగుల దేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో..

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండలం సూరారం గ్రామపంచాయతీ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రైమరీ మరియూ జిల్లా పరిషత్ విద్యార్థులకు బుధవారం అదే గ్రామానికి చెందిన నాగుల దేవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం తో 230 స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మరియు మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని దాని కోసం నిరంతర కృషి చేయాలని అన్నారు. స్టీల్ బాటిల్స్ కు ఆర్థిక సహాయం అందజేసిన నాగుల దేవేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.



# శివరాంపల్లి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఖాళీ చేయించే ప్రయత్నాన్ని ప్రభుత్వం మానుకోవాలి



**గండిపేట(క్రైం మిర్రర్):** శివరాంపల్లిలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదీనంలోని తెలంగాణ ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని విద్యా సంవత్సరం మధ్యలోనే ఖాళీ చేయించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కె.మల్లేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఖాళీ చేయించే ప్రయత్నిం చేస్తున్నారన్నారు. ఈ చర్యను అసెంబ్లీ కన్వీనర్ కె.మల్లేష్‌యాదవ్, రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సందీప్‌ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి హరికిషన్‌జీ, రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎస్.రాజశేఖర్‌రెడ్డి, విజయ్‌యాదవ్, స్థానికులతో కలిసి అడ్డుకున్నారు. ప్రభుత్వం కొత్త హాస్టళ్లు ప్రారంభించడానికి ఎన్నికైందే తప్ప ఇప్పటికే ఉన్న బీసీ హాస్టళ్లను మూసి వేయడానికి కాదన్నారు. పేద, వెనుకబడిన తరగతుల విద్యార్థుల భవిష్యత్తుతో ఇలా ఆడుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వసతి గృహాన్ని ఖాళీ చేయించే ఈ అన్యాయ చర్యను వెంటనే నిలిపివేయాలని, అలాగే హాస్టల్‌లో అసరమైన మరమ్మత్తులు, సదుపాయాల అభివృద్ధి తక్షణమే చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే శివరాంపల్లి జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల రంగారెడ్డి జిల్లాలోనే అత్యుత్తమ పాఠశాలల్లో ఒకటి సమీపంలోని వసతి గృహం విద్యార్థులను తరలించడం వల్ల పేద విద్యార్థులు ఈ మంచి పాఠశాలలో చదివే విలువైన అవకాశాన్ని కోల్పోతారన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మిగిలిన సుమారు 500 సీట్లకు 13వ తేదీ నుంచి తుది కౌన్సిలింగ్

- నేడు ఎన్ఆర్ఐ, పిజేటిఏయూ%-%డబ్ల్యుఎస్‌యూ డ్యూయల్ కోర్స్ లకి కౌన్సిలింగ్
- 14వ తేదీన వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యాసంస్థల సొసైటీ ప్రాయోజిత కోటా సీట్లకి కౌన్సిలింగ్
- 17వ తేదీ నుంచి కొత్త వ్యవసాయ కళాశాలల సీట్లు మరియు రెగ్యులర్/ ప్రత్యేక కోటా సీట్లకి కౌన్సిలింగ్
- 17వ తేదీన కొత్త కళాశాలల సీట్ల కౌన్సిలింగ్ కి హాజరుకానున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరాలు వెల్లడించిన ఉపకులపతి అల్దాస్ జానయ్య

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుల కౌన్సిలింగ్ తుది దశకు చేరుకున్నది. ఈనెల 13వ తేదీ నుంచి 21వ తేదీ వరకు వివిధ కేటగిరీల సీట్ల భర్తీకి కౌన్సిలింగ్ ను నిర్వహించనున్నట్లు పిజేటిఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రకటించారు. ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం వాక్-ఇన్-కౌన్సిలింగ్ ను నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. అదే రోజు అనగా నవంబర్ 13వ తేదీ (గురువారం) మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ), బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బీఎస్సీ (ఆనర్స్), కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్-ఇన్-కౌన్సిలింగ్ జరగనుందని ఉపకులపతి పేర్కొన్నారు. ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్ మెంట్ (సి%-%ఎన్ఏఆర్ఈ) ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వెబ్ సైట్ లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు. మరోవైపు మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ ఆర్థిక సహకారంతో టీజీ ఈఏపిసెట్%-%2025 లో అర్హత సాధించిన వెనుకబడిన తరగతుల విద్యార్థులకు బిఎస్సి అగ్రికల్చర్ లో మరో 60 సీట్లు ని ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు జానయ్య తెలిపారు. ఈ సీట్లని రాజేంద్రనగర్, వరంగల్, జగిత్యాల, పాలెం, సిరిసిల్ల, అశ్వరావుపేట కళాశాలలలో ఒక్కొ కళాశాలలో 10 సీట్లు చొప్పున భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ సీట్లలో ప్రవేశాల కోసం 14వ తేదీన కౌన్సిలింగ్ ను రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు జానయ్య తెలిపారు. అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఈ ఏడాది నుంచి బీఎస్సి (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సుల్లో మరో 150 సీట్లు అందుబాటులోకి రానున్నాయని ఉపకులపతి అల్దాస్ జానయ్య ప్రకటించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం పిజేటిఏయూ కి మూడు నూతన వ్యవసాయ కళాశాలలని మంజూరు చేసిందని ఆయన తెలిపారు. హుజూర్ నగర్ లో ఏర్పాటు కానున్న కళాశాలలో 30 సీట్లు, కొడంగల్ లో రానున్న కళాశాలలో 30 సీట్లు, నిజామాబాద్ లో ఏర్పాటు కానున్న కళాశాలలో 30 సీట్లు అందుబాటులోకి రానున్నాయని జానయ్య వివరించారు. ఈ కొత్త సీట్లతో పాటు మిగిలిపోయిన రెగ్యులర్/ ప్రత్యేక కోటా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ సీట్ల భర్తీకి ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు జానయ్య వివరించారు. 17, 18, 19 తేదీల్లో రెగ్యులర్ కోటా సీట్లకు 20,21 తేదీల్లో ప్రత్యేక కోటా సీట్లకు కౌన్సిలింగ్ ను నిర్వహించనున్నట్లు జానయ్య వివరించారు. 17వ తేదీన జరిగే కౌన్సిలింగ్ కి హుజూర్ నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారని జానయ్య తెలిపారు. తన నియోజకవర్గం అయిన హుజూర్ నగర్ కళాశాలలో ప్రవేశం పొందే తొలి విద్యార్థికి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపత్రాన్ని అందజేయనున్నారని జానయ్య వివరించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ %ఞఞఞ.జాఞటబ.వసబ.అఆ% లో చూడవచ్చని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.



# పేదలకు అండగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని యరగ%శీ%డ్డపల్లి గ్రామానికి చెందిన రెవెల్లి శ్రీను, నరాల బలహీనతతో, న్యూరాలజీ మైలో న్యూరోపతి సార్కోట డైసిష్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. సహచరుల ద్వారా విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు.. వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి, రెండు లక్షల యాభై వేల ఎల్ఓసిని మంజూరు చేయించి, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులందరితో కలిసి బుధవారం ఎల్ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కాకులవరం అశోక్ రెడ్డి, కుక్కడపు పెద్దరాములు గౌడ్, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, ఎండి ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నర్సింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కురంపల్లి జంగయ్య, సీనియర్ నాయకులు కాకులవరం కరణ్ కుమార్ రెడ్డి, మామిడి అంజయ్య, మాజీ ఎంపీటీసీ అందుగుల ముత్యాలు, మాజీ ఉపసర్పంచ్ వనపర్తి యాదయ్య, మాడెం జంగయ్య, సిలువేరు యాదయ్య, నిమ్మరాసు రమేష్, బచ్చనగోని లింగం, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, వల్లంల మణి, ఆకారపు శ్రీను, రెవెల్లి అంజయ్య, కురంపల్లి నర్సింహ, గ్యార వెంకటేష్, పాలకూర యాదయ్య, తదితరులు తదితరులు పాల్గొన్నారు..

# వేముల వెంకటేష్ నారికేల గురుస్వామి 18వ మహాపడి పూజ

- హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాటేదాన్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి శబరిమలకి 32 మంది స్వాములు పాదయాత్రతో బయలుదేరి వెళ్లారు. మహబూబ్‌నగర్ కందూర్ శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో వేముల వెంకటేష్ నారికేల గురుస్వామి 18వ మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహాపడి పూజలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని స్వామి వారి సేవ పూజా కార్యక్రమంలో ఆశీస్సులు పొందారు. అనంతరం పాదయాత్ర స్వాములకు కతజ్ఞతలు తెలుపుతూ ఆనందంగా పాదయాత్ర కొనసాగాలని ఆ హరిహర పుత్రుని అయ్యప్ప స్వామిని వేడుకోని ఆ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వినయ్‌గురుస్వామి, ప్రశాంత్‌గురుస్వామి, నర్సిరెడ్డి గురుస్వామి, రమేష్‌రెడ్డిగురుస్వామి, కొండలుగురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, అఖిల్, తేజ, భరత్, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

